VISALAANDHRA VIJAYAWADA—Phone No. 324

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ : శుక్రవారం: 12 ఫిబ్రవరి ; 1954 ★ సంచిక 326

ఇటలీలో నూతన మంత్రివర్గం

రోమ్, ఫిబ్రవరి 10

సీనార్ స్కెల్బా నేడు నూతన మంత్రివర్గాన్ని ఏర్పరచాడు. క్రిస్టియన్ డెమాక్రేట్లతోను, లిబరల్సుతోను కలిసి ఈ మంత్రివర్గాన్ని ఇతడు ఏర్పరచాడు. ఇతడు పూర్తిగా కమ్యూనిస్టు వ్యతిరేకి. 590 మంది శాసన సభ్యులలోను ఇతనికి 16 స్థానాల మెజారిటీ వుండటమే కష్టమని అంచనా.

పాకిస్తాన్‌తో సైనికసంధికి సౌదీ అరేబియా నిరాకరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 10

అమెరికా సూచించిన సైనికసహాయసంధిని సౌదీఅరేబియా తిరస్కరించిందని నేడు అభిజ్ఞవర్గాలవారనుకుంటున్నారు. ఒక నెలరోజులుగా ఈవిషయమై రహస్యచర్చలు జరుగుతున్నాయి.

25 వేల మంది బెంగాల్ ఉపాధ్యాయుల సమ్మె ప్రారంభం

35 రూపాయల కరువుభత్యం సముచిత వేతనాలు కావాలని డిమాండు

ఉపాధ్యాయుల సమ్మెకు కలకత్తా విద్యార్థుల సంపూర్ణ సహకారం

[విశాలాంధ్ర విలేఖరి]

కలకత్తా, ఫిబ్రవరి 11

నేడు ప్రారంభమైన 25 వేల బెంగాలు ఉపాధ్యాయుల సమ్మెస్ఫలితంగా మొత్తం 10 లక్షలమంది విద్యార్థులకు పాఠశాలలు మూసివేయబడ్డవి. కలకత్తాలోని కళాశాల విద్యార్థులందరూ ఉపాధ్యాయుల సమ్మెకు సానుభూతిగా నేడు పాఠశాలలకు వెళ్ళడం మానివేసారు. కలకత్తాలోని కార్మిక, రైతు, మహిళా సంస్థలన్నీ సమ్మెను బలపరుస్తున్నాయి.

నేడు మహోత్సాహ వాతావరణంలో ఉపాధ్యాయులు సమ్మె ప్రారంభమైంది. కలకత్తా కళాశాలల విద్యార్థులు ఉపాధ్యాయులకు సానుభూతిగా కళాశాలలకు వెళ్ళటం మానివేసారు. అనేక స్కూళ్ళు కాలేజీల అధికారులు సెలవు ప్రకటించారు. కొన్ని గవర్నమెంటు స్కూళ్ళు మాత్రం కొద్దిమంది విద్యార్థులతో క్లాసులను నడిపినవి.

బెంగాలులోని ప్రభుత్వేతర హైస్కూళ్ళ ఉపాధ్యాయులు, సెకండరీ విద్యాశాఖబోర్డు సూచనలను గురించి తమకు తేలకుండా, కరువుభత్యం కావలెనని ఈ సమ్మెను ప్రారంభించినవి నిజమయిన పాఠశాలలు మిత్రమే.

విద్యార్థుల సహకారం

ఉపాధ్యాయుల సమ్మెకు కలకత్తా విద్యార్థులందరూ అపూర్వమైన సహకారం చేస్తున్నారు. వివిధ విద్యార్థి సంఘాలు ఈ సమ్మెను బలపరుస్తూ ప్రకటనలు చేసాయి. నేటి ఉదయం ఉపాధ్యాయుల విద్యార్థులు కలిసి ఇప్పటికీ పనిచేస్తున్న స్కూళ్ల గేట్లవద్ద పికెటింగు చేయుచూ సానుభూతిగా కళాశాలలకు వెళ్ళకుండా మానివేసారు. అనేక స్కూళ్ళ కాలేజీల అధికారులు సెలవు ప్రకటించారు. కొన్ని గవర్నమెంటు స్కూళ్ళు మాత్రం కొద్దిమంది విద్యార్థులతో క్లాసులను నడిపినవి.

బెంగాలులోని ప్రభుత్వేతర హైస్కూళ్ళ ఉపాధ్యాయులు, సెకండరీ విద్యాశాఖబోర్డు సూచనలను గురించి తమకు తేలకుండా, కరువుభత్యం కావలెనని ఈ సమ్మెను ప్రారంభించిన నిజమయిన పాఠశాలలు మిత్రమే.

విద్యార్థుల సహకారం

ఉపాధ్యాయుల సమ్మెకు కలకత్తా విద్యార్థులందరూ అపూర్వమైన సహకారం చేస్తున్నారు. వివిధ విద్యార్థి సంఘాలు ఈ సమ్మెను బలపరుస్తూ ప్రకటనలు చేసాయి. నేటి ఉదయం ఉపాధ్యాయుల విద్యార్థులు కలిసి ఇప్పటికీ పనిచేస్తున్న స్కూళ్ల గేట్లవద్ద పికెటింగు చేయుచూ సానుభూతిగా కళాశాలలకు వెళ్ళకుండా మానివేసారు. అనేక స్కూళ్ళ కాలేజీల అధికారులు సెలవు ప్రకటించారు. కొన్ని గవర్నమెంటు స్కూళ్ళు మాత్రం కొద్దిమంది విద్యార్థులతో క్లాసులను నడిపినవి.

బెంగాలులోని ప్రభుత్వేతర హైస్కూళ్ళ ఉపాధ్యాయులు, సెకండరీ విద్యాశాఖబోర్డు సూచనలను గురించి తమకు తేలకుండా, కరువుభత్యం కావలెనని ఈ సమ్మెను ప్రారంభించిన నిజమయిన పాఠశాలలు మిత్రమే.

విద్యార్థుల సహకారం

ఉపాధ్యాయుల సమ్మెకు కలకత్తా విద్యార్థులందరూ అపూర్వమైన సహకారం చేస్తున్నారు. వివిధ విద్యార్థి సంఘాలు ఈ సమ్మెను బలపరుస్తూ ప్రకటనలు చేసాయి. నేటి ఉదయం ఉపాధ్యాయుల విద్యార్థులు కలిసి ఇప్పటికీ పనిచేస్తున్న స్కూళ్ల గేట్లవద్ద పికెటింగు చేయుచూ సానుభూతిగా కళాశాలలకు వెళ్ళకుండా మానివేసారు. అనేక స్కూళ్ళ కాలేజీల అధికారులు సెలవు ప్రకటించారు. కొన్ని గవర్నమెంటు స్కూళ్ళు మాత్రం కొద్దిమంది విద్యార్థులతో క్లాసులను నడిపినవి.

బెంగాలులోని ప్రభుత్వేతర హైస్కూళ్ళ ఉపాధ్యాయులు, సెకండరీ విద్యాశాఖబోర్డు సూచనలను గురించి తమకు తేలకుండా, కరువుభత్యం కావలెనని ఈ సమ్మెను ప్రారంభించిన నిజమయిన పాఠశాలలు మిత్రమే.

విద్యార్థుల సహకారం

ఉపాధ్యాయుల సమ్మెకు కలకత్తా విద్యార్థులందరూ అపూర్వమైన సహకారం చేస్తున్నారు. వివిధ విద్యార్థి సంఘాలు ఈ సమ్మెను బలపరుస్తూ ప్రకటనలు చేసాయి. నేటి ఉదయం ఉపాధ్యాయుల విద్యార్థులు కలిసి ఇప్పటికీ పనిచేస్తున్న స్కూళ్ల గేట్లవద్ద పికెటింగు చేయుచూ సానుభూతిగా కళాశాలలకు వెళ్ళకుండా మానివేసారు. అనేక స్కూళ్ళ కాలేజీల అధికారులు సెలవు ప్రకటించారు. కొన్ని గవర్నమెంటు స్కూళ్ళు మాత్రం కొద్దిమంది విద్యార్థులతో క్లాసులను నడిపినవి.

బెంగాలులోని ప్రభుత్వేతర హైస్కూళ్ళ ఉపాధ్యాయులు, సెకండరీ విద్యాశాఖబోర్డు సూచనలను గురించి తమకు తేలకుండా, కరువుభత్యం కావలెనని ఈ సమ్మెను ప్రారంభించిన నిజమయిన పాఠశాలలు మిత్రమే.

విద్యార్థుల సహకారం

ఉపాధ్యాయుల సమ్మెకు కలకత్తా విద్యార్థులందరూ అపూర్వమైన సహకారం చేస్తున్నారు. వివిధ విద్యార్థి సంఘాలు ఈ సమ్మెను బలపరుస్తూ ప్రకటనలు చేసాయి. నేటి ఉదయం ఉపాధ్యాయుల విద్యార్థులు కలిసి ఇప్పటికీ పనిచేస్తున్న స్కూళ్ల గేట్లవద్ద పికెటింగు చేయుచూ సానుభూతిగా కళాశాలలకు వెళ్ళకుండా మానివేసారు. అనేక స్కూళ్ళ కాలేజీల అధికారులు సెలవు ప్రకటించారు. కొన్ని గవర్నమెంటు స్కూళ్ళు మాత్రం కొద్దిమంది విద్యార్థులతో క్లాసులను నడిపినవి.

బెంగాలులోని ప్రభుత్వేతర హైస్కూళ్ళ ఉపాధ్యాయులు, సెకండరీ విద్యాశాఖబోర్డు సూచనలను గురించి తమకు తేలకుండా, కరువుభత్యం కావలెనని ఈ సమ్మెను ప్రారంభించిన నిజమయిన పాఠశాలలు మిత్రమే.

విద్యార్థుల సహకారం

ఉపాధ్యాయుల సమ్మెకు కలకత్తా విద్యార్థులందరూ అపూర్వమైన సహకారం చేస్తున్నారు. వివిధ విద్యార్థి సంఘాలు ఈ సమ్మెను బలపరుస్తూ ప్రకటనలు చేసాయి. నేటి ఉదయం ఉపాధ్యాయుల విద్యార్థులు కలిసి ఇప్పటికీ పనిచేస్తున్న స్కూళ్ల గేట్లవద్ద పికెటింగు చేయుచూ సానుభూతిగా కళాశాలలకు వెళ్ళకుండా మానివేసారు. అనేక స్కూళ్ళ కాలేజీల అధికారులు సెలవు ప్రకటించారు. కొన్ని గవర్నమెంటు స్కూళ్ళు మాత్రం కొద్దిమంది విద్యార్థులతో క్లాసులను నడిపినవి.

2 పోలీసుమండలాలుగా కర్నూలు జిల్లా విభజన

కర్నూలు, ఫిబ్రవరి 10

కర్నూలు జిల్లాను ఈ నెల నుంచీ రెండు పోలీసు మండలాలుగా విభజించడానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

కర్నూలు నగరం, కర్నూలు తాలూకాలు కలిపి ఒక జిల్లా పోలీసు సూపరింటెండెంటు కింద, మరికొన్ని కర్నూలుజిల్లాలోని మరొక జిల్లా సూపరింటెండెంటు కింద వుంటారు. మొదటివారి కార్యాలయం కర్నూలు, రెండవవారి కార్యాలయం నంద్యాల. రాజధాని మారుతుంగా పోలీసులపని ఎక్కువయినందున ఈ విభాగం అవసరమైనదట.

అమెరికా సామ్రాజ్యవాదుల అహంయిత్యాన్ని అరికట్టాలి

పాక్ - అమెరికా సైనిక సంధిని విరసించుతూ 14 న సభలు జరపాలి

ఆంధ్ర కమ్యూనిస్టు కార్యవర్గం విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 1

పాక్ అమెరికా సైనికసంధి, అమెరికా కుట్రలను మన సరిహద్దులకే తీసుకువచ్చింది. భారత-పాకిస్తాన్‌లను యుద్ధోన్మాదుల కూటమిలోకి ఈడ్వాలని అమెరికా ప్రయత్నించుతూంది. ఇది రెండుదేశాల స్వాతంత్ర్యానికీ ముప్పు - కావున ఫిబ్రవరి 14 న ఆంధ్రదేశ మంతటా పాక్ - అమెరికా సైనిక సంధి ప్రయత్నాలను నిరసించుతూ సభలు జరపవలసిందని ఆంధ్ర కమ్యూనిస్టు కార్యవర్గం నేడు విజ్ఞప్తి చేసింది.

ఆ విజ్ఞప్తిలో ఇంకా ఇలా వుంది. ప్రపంచమంతటా విమాన, నావికా, సైనిక కేంద్రాలను నిర్మించుతూ, ప్రపంచాధిపత్యంకోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు సాగించుతున్న కుట్రలలో పాక్ - అమెరికా సైనిక ఒడంబడికతో భారతదేశ సరిహద్దున పడ్డాయి. పాకిస్తాన్ భూమిపై అమెరికా మిలిటరీ కేంద్రాలను నిర్మించుకోడానికీ, పాకిస్తాన్‌కు మారణాయుధాలను సప్లయిచేసి 10 లక్షల సైన్యానికి తర్ఫీదు ఇచ్చేందుకు ఒడంబడిక కుదిరినట్లు తెలుస్తోంది.

కాశ్మీర్ సమస్యలో రెండు దేశాల మధ్యవున్న కలతలను వినియోగించుకొని, పాకిస్తాన్ ప్రభుత్వాన్ని భారతదేశంపైకి రెచ్చగొట్టజాలి, లేదా రెండు దేశాలను యుద్ధోన్మాదుల కూటమిలోకి ఈడ్వటానికి యిది అమెరికన్ పన్నాగం. అందుచేత ఇరుదేశాల ప్రజలు యీ ఒడంబడికను నిరసించాల్సివుంది. ఆసియావాసులను పరస్పరం కొట్లాడుకొనునట్లుగా చేయాలని చుట్టుపన్నుతున్న అమెరికన్ సామ్రాజ్యవాదుల దుర్మార్గాన్ని సహించమని భారత ప్రజలు, పాకిస్తాన్ ప్రజలు ఐక్యకంఠంతో యెలుగెత్తి చాటాలి.

మన పొరుగు దేశాలైన సోవియట్ యూనియన్, చైనా రిపబ్లిక్కులపైకి దాడి వెడలేందుకు పాకిస్తాన్‌లో మిలిటరీ కేంద్రాలను వినియోగించుకోవాలని అమెరికన్ సామ్రాజ్యవాదుల తాత్పర్యం కనుపడుతున్నారు. ప్రపంచ శాంతిని భగ్నపరచి మూడవ ప్రపంచ యుద్ధానికి దారి తీసేందుకు అమెరికా చేస్తున్న యీ ప్రయత్నాలు పాకిస్తాన్ భారతదేశాల స్వాతంత్ర్యానికి ముప్పుగా పరిణమించుతాయి. కాబట్టి తమ దేశ స్వాతంత్ర్యాన్ని గౌరవించే ప్రజాస్వామ్యవాదులంతా పాక్-అమెరికా ఒడంబడికను ఖండించాలి.

ఫిబ్రవరి 14 వ తేదీన ఆంధ్రదేశ మంతటా సభలు జరిపి, ప్రపంచశాంతికీ మన దేశ స్వాతంత్ర్యానికి ప్రమాదంగా పరిణమించే పాక్ - అమెరికన్ ఒడంబడికను నిరసించాలి. భారతదేశంలోని రాజకీయ పార్టీలన్నీ అమెరికన్ వైఖరిని తీవ్రంగా నిరసించాలి. కావున మన దేశం ఆర్థికపరంగా అమెరికన్లు దోచ్యం కల్గించకొని, మన స్వాతంత్ర్యాన్ని తాకట్టు పెట్టుకోవడానికి వీలయినంతపనే ఆర్థిక ఒడంబడికలన్నిటినీ నెహ్రూ ప్రభుత్వం రద్దుచేసుకోవాలని స్పష్టం చేయాలి.

పాక్ - అమెరికా సైనిక ఒడంబడికను నిరసించండి!

యుద్ధోన్మాదుల కుట్రను భగ్నం చేయండి!

పెప్సూ ఎన్నికలు

కాంగ్రెసుకు సిక్కు భూస్వాముల అండ

డల్హౌజీ (పెప్సూ), ఫిబ్రవరి 10

శామధారీ దర్బారు సంస్థకు చెందిన మహారాజా సింగ్ సింగ్ నేడొక ప్రకటనలో, తాము కాంగ్రెసును పూర్తిగా బలపరుస్తామని ప్రకటించారు.

శామధారీ దర్బారు అను సంస్థ సిక్కులలోని ఒక ఉపశాఖకు చెందిన భూస్వాముల సంస్థ. ఈ సంస్థ తరుపు మహారాజా సింగ్ రాజ్యసభకు ఎన్నుకోబడ్డారు. పెప్సూలో పస్తుతం జరుగుతున్న ఎన్నికలలో ఈ సంస్థ పూర్తిగా కాంగ్రెసును బలపరచ నిశ్చయించింది.

తిరువాంకూరు కొచ్చిన్‌లో కాంగ్రెస్ పరాజయం

భారతదేశం మొత్తంమీద కాంగ్రెసు పరాజయానికి నాందీప్రస్తావన కాగలదని అజయఘోష్ ఉద్ఘాటన

క్విలన్, ఫిబ్రవరి 10

తిరువాంకూర్ - కొచ్చిన్‌లో వామపక్షాల విజయం భారతదేశ మొత్తంమీదనే వామపక్షాల విజయానికీ, కాంగ్రెసు పరాజయానికీ నాందీప్రస్తావన కాగలదని భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అజయకుమార్ ఘోష్ ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ స్పష్టంచేశారు.

వామపక్షాల తరుపు నేడిక్కడ జరిగిన ఎన్నికల సభలో ప్రసంగిస్తూ అజయఘోష్ ఇలా అన్నాడు:

"ఈ రాష్ట్రంలో వామపక్షాల సాధించే నిర్ణయాత్మకమైన విజయం భారత దేశం మొత్తం మీద కాంగ్రెసు పరాజయానికి నాంది కాగలదు".

"నేటి కాంగ్రెస్ 1947 కు పూర్వమున్న కాంగ్రెసు కాదు. మతాన్ని రాజకీయాలతో కలపరాదని కాంగ్రెసు లోగడ వాదించింది. ఆ కారణంతోనే ముస్లిం లీగును విమర్శించింది. కాని ఈనాడు కాంగ్రెసు మతాధిపతులతోను, సంస్థానాధిపతులతోను, పెట్టుబడిదారులతోను లాలూచీ అయింది.

"కాంగ్రెసు పరిపాలన అంటే, సంస్థానాధిపతులు, భూస్వాములు, పెట్టుబడిదారుల పరిపాలన కనుక పారంపర్యం కాంగ్రెసును బలపరుస్తున్నారు

"కాంగ్రెస్ భూతన్నీహీరులుంటారనీ కాని చదలిపోయిన్నాయి. ఆ సంస్థలో కీచులాటలు వృద్ధిపొందుతున్నవి. ప్రతి రాష్ట్రం ప్రభుత్వం, కాక, ఆ సంస్థలో ప్రవేశించిన పదవీ వ్యామోహాలు సమస్యలకు కారణం" అని అజయ ఘోష్ ఖండించారు.

వామపక్ష నిర్యాణ ఘటన కార్యక్రమాన్ని వివరిస్తూ అజయఘోష్ ప్రసంగం ముగించారు.

కలకత్తాలో సోవియట్ సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రథమ ప్రదర్శనకు పదివేలకుపైగా ప్రేక్షకులు

కలకత్తా, ఫిబ్రవరి 10

సోవియటు సాంస్కృతిక ప్రతినిధి వర్గం యీనాడు తమ ప్రథమ ప్రదర్శనాన్ని ప్రదర్శించింది. ఈ ప్రదర్శనాలను చూడ్డానికి పదివేలమందికిపైగా ప్రజలు వచ్చారు.

ఈ ప్రదర్శన 'ఫ్రాన్సిస్ జిలియా'లో జరిగింది. ప్రదర్శన కొనసాగిన విస్తృతమైన దోగ్యాట్లు చేశారు. ప్రదర్శన ప్రారంభానికి యింతో ముందుగానే టిక్కెట్లు అమ్ముడైపోవటంవల్ల చాలమంది నిరాశతో వెనుదిరిగిపోవలసి వచ్చింది.

ఈ ప్రతినిధివర్గం రేపు గూడ మరొక ప్రదర్శన యివ్వబోతున్నారు.

రేపటి రాత్రి యీనాడు మరొక సాంస్కృతిక ప్రదర్శన యివ్వబోతుంది సాంస్కృతిక ప్రతినిధివర్గం.

తిరువాంకూరులో ఉపాధ్యాయుని విరాహార దీక్ష

త్రివేంద్రం, ఫిబ్రవరి 10

తిరువాంకూరులో, తిరుచూరు జిల్లాకు చెందిన ప్రాథమికోపాధ్యాయుడు శ్రీ యస్. వి. జోసెఫ్ ముఖ్యమంత్రి ఇంటిముందు ఆమరణాంత నిరాహార దీక్ష పూనారు.

ఈ జిల్లాలోవున్న 5 వేలమంది గ్రామీణ స్కూళ్ళ ఉపాధ్యాయులు, తమకు గూడా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులకు ఇచ్చే జీతాలిచ్చాలనీ, 1952 కు పూర్వం వున్న జీతాలస్కేళ్ళను పునరుద్ధరించాలనీ ఆందోళన చేస్తున్నారు.

ప్రాథమికోపాధ్యాయులు కనీస కోర్కెలను తీర్చవలసిందిగా కోరుతూ, ముఖ్యమంత్రి శ్రీ ఎ. జె. జాన్‌గారి గృహానమ్మాన ప్రారంభింపబడిన యీ నిరాహార దీక్ష.

కాంగ్రెసు గూడ దీక్షకు సంఘీభావం తెలిపించుకు, ప్రాథమికోపాధ్యాయులకు న్యాయం జరిగేట్లు చూడాలని కోరుతూ, ఎర్నాకులంలో, తిరువాంకూర్ కొచ్చిన్ కాంగ్రెసు అధ్యక్షులు యింటి ముందు మరో ప్రాథమికోపాధ్యాయుడు కూడా అదే విధమైన దీక్షను పూనారు.

విశాలాంధ్ర ప్రత్యేక సంచిక

విజయవాడ వద్ద కృష్ణానదిపై 13 వ తేదీ శనివారం నాడు రోడ్డు బ్రిడ్జి రెగ్యులేటర్‌కు శంకుస్థాపన మహోత్సవం జరుగుతున్న సందర్భంలో "విశాలాంధ్ర" ప్రత్యేక సంచిక 8 పేజీలతో వెలువడుతోంది. ఆదివారం పత్రిక చందాదార్లకు ఈప్రత్యేక సంచిక పంపబడుతుంది. 14 వ తేదీ ఆదివారంనాడు విశాలాంధ్ర నాలుగు పేజీలతో మాత్రమే వెలువడుతుంది. పాఠకులు, ఏజంట్లు ఈ విషయాన్ని గమనించ ప్రార్థన.

మేనేజరు :

"విశాలాంధ్ర"

చెరకు ధర హెచ్చింపుకై సత్యాగ్రహం

ఇంతవరకు 200 మందిఅరెస్టు

లఖ్నో, ఫిబ్రవరి 10

చెరకు ధరను టన్ను కు 1-8-0 నుండి, 1-12 0 కు పెంచవలెనని కరిగోజులుగా సాగుతున్న సత్యాగ్రహంలో ఇంతవరకు 200 మంది అరెస్టయినారు.

ఈ ఉద్యమాన్ని హింద్ కిసాన్ పంచాయితీ నాయకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంలో నేడు మిల్లు గేటుదగ్గర పికెటింగు చేస్తున్న నలుగురు ప్రజాసోషలిస్టు సభ్యులను, 5 గురు వాలంటీర్లను పోలీసులు అరెస్టుచేశారు.

యూరప్ సమష్టి భద్రతకు సోవియట్ ప్రతిపాదన ముసాయిదా

★

ఆంగ్లో అమెరికన్ సైనికకూటమి నిర్మాణ పథకాలకుబదులుగా మాలొటొవ్ సూచన

బెర్లిన్, ఫిబ్రవరి 10

సోవియటు, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు విదేశాంగ మంత్రుల సమావేశంలో యూరప్ సమష్టి భద్రతకు మాలొటొవ్ నేడొక ఒడంబడిక ముసాయిదాను ప్రతిపాదించాడు.

అమెరికా కలపెట్టిన యూరప్ కూటమి నిర్మాణమే యూరప్ భద్రతకు ఉత్తమోత్తమ మార్గమని పశ్చిమ రాజ్యాల మంత్రులు ఇంతవరకూ వాదిస్తూ వచ్చారు. పశ్చిమ జర్మనీ సేనలను బాగా పెంచి, వాటితో నాటో యూరప్ సైన్య నిర్మాణం సాగించడం ఈ 'యూరప్ కూటమి నిర్మాణ పథకం'లో ఒక ముఖ్యాంశం.

ఆ ప్రణాళిక జర్మనీలో సైనిక తత్వాన్ని, నాజీ తీవ్రవాద తత్వాన్ని పోత్సహించి, యూరప్ భద్రతకు తిరిగి భంగం కలిగిస్తుందనీ, అది ప్రధానంగా సోవియటుపై దెబ్బ తీసేందుకు ఉద్దేశించబడినదనీ, శాంతి సాధనకు అడుగు, మరొక యుద్ధానికి దారి తీసేదనీ, విదేశాంగ మంత్రుల సమావేశంలో మాలొటొవ్ మొదటి నుండి విమర్శిస్తూ వచ్చాడు. ఆ ప్రణాళికను పశ్చిమ రాజ్యాల విస్తరించినదాడే జర్మనీ సమస్య భద్రత పరిష్కారమూ, యూరప్ భద్రతా సాధ్యపడుతున్నాడు.

ఆ ప్రణాళికకుబదులుగా యూరప్‌కు సంబంధించిన భద్రత పేరార్థజాతికి కేటి ముసాయిదా ఒడంబడికను మాలొటొవ్ ప్రతిపాదించాడు.

అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశం నేడు మాలొటొవ్ అధ్యక్షతను జరిగింది. నేటి సమావేశం 1½ గంటసేపు సాగింది. ఇంతవరకూ ఎనిమిదవ ఏ రోజూ సమావేశం జరగలేదు.

ముసాయిదా అంశాలు

మాలొటొవ్ ప్రతిపాదించిన ముసాయిదా ఒడంబడిక పాఠాన్ని సమావేశపరిశీలించినట్లు పొద్దూపోవటంవల్ల ఈ ఒడంబడికను స్పష్టపరచేసింది.

ఈ "యూరప్ సమష్టి భద్రత ఒడంబడిక" విషయమై యూరప్ రాజ్యాల సమావేశం జరిపే దుకు తగిన సర్వాలను బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు సోవియటు ప్రభుత్వాలు వెంటనే తీసుకోవాలని ఈ ముసాయిదా కోరింది.

జర్మన్ సమస్యపై కొత్త సూచన

యూరప్ సమష్టి భద్రత ఒడంబడిక ముసాయిదాతో పాటు, జర్మనీ ఏకీకరణా, శాంతిసంధీ జరిపేలాగా ఆ దేశంలో తీసుకోవలసిన చర్యలను గురించి కూడా మాలొటొవ్ ఒక కొత్త ప్రతిపాదన చేశాడు. అందులో తీసికున్న అంశాలున్నాయి.

1. మరొక ఆరు మాసాల్లో, జర్మనీలోని నాలుగు అగ్రరాజ్యాల ఆక్రమణ సేనలన్నీ, ఏకకాలంలో తొలగిపోవాలి. కాశలా పనులకు మాత్రం కొద్దిమంది సైనికులు ఉండవచ్చు వారి సంఖ్యను నాలుగు రాజ్యాల ప్రభుత్వాలూ సమిష్టిగా నిర్ణయించాలి.

2. జర్మనీ తూర్పు, పశ్చిమ భాగాలలో స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలి. అఖిల జర్మనీ ప్రభుత్వం ఏర్పడేవరకు ఇప్పటి తూర్పు, పశ్చిమ జర్మనీ ప్రభుత్వాలు కూడా, తక్కిన దేశాలతో సరిసమాన హోదాగల్గిన రాష్ట్రాలుగా ఉండాలి. తూర్పు జర్మనీ విషయంలో సోవియటుకు, పశ్చిమ జర్మనీలో పశ్చిమ రాజ్యాలు కూడాడానికి ఈ అధికారం ఉంటుంది.

3. అంతరంగిక శాంతిభద్రతల రక్షణకు కావలసిన పోలీసు దళాలను ఉంచుకోడానికి తూర్పు, పశ్చిమ జర్మనీలకు అనుమతివ్వాలి. ఆ పోలీసులకు ఎంత ఉండాలి, వాని కెలాటి ఆయుధాలుండాలి అన్న విషయాలను నాలుగు అగ్రరాజ్యాలూ కలిసి నిర్ణయించాలి.

ఈ ఒడంబడిక క్రమంగా అమలు జరుగుతున్నదీ లేదీ పరిశీలించేందుకు తూర్పు పశ్చిమ జర్మనీల్లో నాలుగు అగ్రరాజ్యాల ప్రతినిధులతో పర్యవేక్షణ దళాలను నియమించాలి.

"జర్మనీ తటస్థంగా ఉండేలా చేసేందుకూ, జర్మన్ సమస్య పరిష్కారానికి అనుకూల పరిస్థితులను కల్పించేందుకూ, ఈ ఒడంబడిక ఎంతో ఉపయోగపడుతుంది" అని ఆలోచనం స్పష్టంచేసింది.

మాలొటొవ్ ప్రసంగం

యూరప్ సమష్టి భద్రత ఒడంబడిక ముసాయిదాతో, జర్మనీపై తీసుకోవలసిన చర్యలను ప్రతిపాదిస్తూ మాలొటొవ్ ఇలా అన్నాడు :

"యూరప్ రెండు సైనికకూటములు కాకుండా చేయడం అన్నటి కన్నా ప్రధానం అని చరిత్ర పాఠం నేర్పుతోంది. గతంలో అలా కూటములు ఏర్పడడం ఘోరంగా రెండు ప్రపంచ యుద్ధాలకు దారితీసింది.

(మిగతా 4 వ పేజీలో)

హైద్రాబాద్ ఖైదీలకు ఒక నెలశిక్ష మాఫీ

హైదరాబాదు, ఫిబ్రవరి 10

హైద్రాబాదు సెంట్రల్ జైలులోవున్న 500 మంది రాజకీయ ఖైదీలకు శిక్షాకాలంలో ఒక నెలరోజులు తగ్గించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం 50 మంది ఖైదీలు విడుదల అవుతారు.

జైళ్ళను జైళ్ళకు శిక్షాకాలాలుగా కాక శిక్షణాకాలాలుగా మార్చడ కోసమే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకున్నదని హోం మంత్రి శ్రీ బిందు ఒక ప్రకటన చేశారు.

1954 ఫిబ్రవరి 12 శుక్రవారం
విజయ సంవత్సర
మాఘ శుద్ధ
దశమి రా. 12-58
రోహిణి వ. 12-40

విశాలాంధ్ర

12-2-54 శుక్రవారం

నందికొండకు రెండు ప్రమాదాలు

నందికొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని గురించిన తర్జన భర్జనలు మరొకసారి తలెత్తాయి. కేంద్ర ప్రభుత్వంవారు పురాతన వస్తు పరిశోధనశాఖ వారిని రంగంమీదకు పంపటం యిందుకు దోహద మిచ్చింది.

నాగార్జునకొండ శిథిలసంపదను సంరక్షించేందుకూ పరిశోధించేందుకూ గతంలో ఏ మాత్రం శ్రద్ధజూపని పరిశోధనాశాఖ యిప్పుడు కళ్లు తెరిచి నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికే అడ్డు పెడుతోంది. ఇరుకటు, కృష్ణా పెన్నాకు ప్రాజెక్టు పోయి ఇండనికడుపుబ్బరంతో వున్నవారికి అడ్డు వుల్లకు మరొక అవకాశం దొరికింది. పురాతన శిథిల సంపదనుసంరక్షించేందుకు నందికొండవద్ద గాకుండా మరెక్కడనైనా కృష్ణకు ప్రాజెక్టులు కట్టి నీటిని సద్వినియోగం చేసుకోవాలని మద్రాసునుంచి వచ్చే ఒక ఆంగ్ల దిన పత్రిక సలహా యిస్తోంది.

ప్రాచీన గొప్పతనాన్ని త్రవ్వి తీసేందుకు ప్రస్తుత సౌభాగ్యానికి దోహదమిచ్చే నందికొండను బలి చేయకూడదనీ, శిథిల సంపదనంతటినీ వేరొక చోటికి చేర్చి భద్రపరచాలేగాని క్షేత్రాన్ని సహితం కాపాడాలనే తలంపు సరిగాదనీ లోగడ రెండుసారులు మేము విదితం చేశాం. 30 లక్షల యకరాలను సాగులోకి తెచ్చి, విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసి విశాలాంధ్ర మొత్తంగా ఎంతో ప్రయోజనకారికాగల నందికొండ ప్రాజెక్టుపై సాకులో పంచవర్ష ప్రణాళికలో చేర్చకపోయినప్పటికీ తెలుగుజాతి సహించదనిమరొకసారి హెచ్చరిక చేస్తున్నాం.

పోతే ఆనకట్ట ఎత్తును తగ్గించాలనేది మరొక ప్రమాదం. ఆనకట్ట ఎత్తు 590 అడుగులుంటేనే గాని ఆంధ్ర ప్రాంతానికి గరిష్ఠ ప్రయోజనం కలగదు. కాని ఆంధ్ర హైదరాబాదు ఇంజనీర్లు 566 అడుగుల ఎత్తున మాత్రం ఆనకట్టను కట్టమని సూచించేందుకు ఒప్పందమయినట్లు వింటున్నాం. తెలంగాణాను తక్కువ ఎత్తు ఆనకట్ట సరిపోతుంది గనక, అంతకు మించిన ఎత్తు అదనపు ఖర్చుతో గూడిన పని అయినందున హైదరాబాదు ప్రభుత్వం ఎత్తు తగ్గించటానికి పట్టుబట్టినట్లు తెలుస్తోంది. ఆనకట్ట ఎత్తు యీ విధంగా తగ్గించటం వలన ప్రస్తుత ఆంధ్ర ప్రాంతంలో వందలక్షల యకరాలకు శాశ్వతంగా నీరు నిరాకరించటం అవుతుంది. 590 అడుగులు ఎత్తున ఆనకట్ట కట్టినందున తెలంగాణా ప్రాంతానికి అటవంగా కలిగే అపకారమేమీ లేదు.

పెట్టుబడి ఎటూ కేంద్ర ప్రభుత్వం పెట్టవలసిందే. పోగా ఎవరి వంతు బాకీ ఎంత వుంటుందనేదే సమస్య. నందికొండ ఆనకట్ట ఎత్తు తగ్గించినందున వచ్చే నష్టాన్ని ఆంధ్ర ప్రభుత్వమే భరించాలి. ఆ విధంగా ఆంధ్ర ప్రభుత్వం ఒప్పుకోకపోతే ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలి. ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకపోతే ఆ నష్టాన్ని ఆంధ్ర ప్రభుత్వం

తగువుపెట్టి తమాషా చూస్తున్న ప్రభుత్వం

పాఖాల్ తాలూకా రైతు, కమ్యూనిస్టు కార్యకర్తల నిరసన ప్రకటన

వర్ధంపేట, ఫిబ్రవరి 6

పాఖాల్ తాలూకా తిమ్మరాయునిపాడు, పాపాయిపేట ప్రజలమధ్య భూమి తగాదాలుపెట్టి, వారిని కోర్టుల వెంట తిప్పి నాశనం చేస్తున్న హైద్రాబాద్ ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ పాఖాల్ తాలూకా రైతుసంఘ కార్యకర్త శ్రీ కంది వీరారెడ్డి కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ ఎమ్. ప్రభాకర్‌గార్లు ఈ విధంగా ప్రకటిస్తున్నారు.

పాఖాల్ తాలూకాలో తిమ్మరాయునిపాడు గ్రామ ప్రజలనుండి 1350 ఫసలీలో ఆటుక అధికారులు, వారి సేవ్యంక్రింద వున్న భూమిని రిజర్వు అడవి క్రింకి తీసుకున్నారు. తిరిగి తమ యిష్టం వచ్చినచోట కోయడంలో అంత భూమి చూపెడ్తామని ఆ అధికారులు ఆ గ్రామస్థులకు వాగ్దానం చేశారు.

ఆ గ్రామస్థులు అన్నంబొట్టు పెడుతున్న ప్రభుత్వం గెట్టో నెంబరు భూములు కావాలని కోరారు. వారు ఆ గెట్టో నెంబర్ భూములమీద అంతకు పూర్వమే ఎన్నో సంవత్సరాలనుండి పాపాయిపేట గ్రామ ప్రజలు కబ్జాకల్గియున్నారు. ప్రభుత్వానికి కాలలు మీద పేషుల్ చేయుటకు ఎంత ప్రయత్నించినా జంకలేదు. కాటి నుండి కేటికాలా తమ కబ్జాభూములు తమకే చెందాలని కబ్జాలు కదలకుండా తాలూకా మెందజేసి హైద్రాబాద్ కేంద్రదరకుగల అన్ని కోర్టులలోనూ అందరి అధికారులకద్దరు దావాలు వేస్తూ వస్తున్నారు.

పాపాయిపేట రైతులనుండి వేల ఖర్చు చేయచూస్తున్న భూమి 450 ఎకరాలు. ఏ ముప్పై సంవత్సరాలకు పైనుండో ఈ రైతుల కబ్జాలోనూ, హక్కుభుక్తంలోనూ ఉన్నది. ఈ భూములపై బావులు, తోటబావులు కొట్టాలు, ఇండ్లురాతికట్టడాలు వగైరాలతో స్థిరనివాసంగా ఉంటున్న రైతాంగంలో కాపులు వెందరికొనిన, హరిజనులు, లంబాడీలు వగైరా ప్రభుత్వానే గుర్తించబడిన వెనుకబడ్డ 'జాతుల' ప్రజలున్నారు వీరే అధికంగా ఉన్నారు. ఈ గ్రామస్థులలో బాటు దీని ప్రక్కనేవున్న బోజ్జేపల్లి గ్రామంలోని రైతులకు గూడా ఈవిధంగానే కోర్టులకు ఈభూములపై హక్కులు, కబ్జాలున్నవి.

ఈ భూమి మెత్తం పాపాయిపేట గ్రామ ప్రజలకు జీవనాధారం. ఇది పోతే వారికి ఏ మిగలదు. మాడి చావాల్సిందే. అందులోనుండి కాటి నుండి కేటికాలా ఇంత తీవ్రంగా ఎదిరిస్తూ వస్తున్నారు. ఇప్పటికే 11 వేల రూపాయలకు పైగా దావాలకు వదిలినాయి.

భూస్వామి దుర్మార్గం

ఈ సమయంలో రైతుల అదృష్టాన్ని, నిస్సహాయతనూ చూసి ఆ భూమివంతనూ జహబూబ్ రెడ్డి అనే పెద్ద భూస్వామి ఆ భూములు కొట్టివేయడానికి సిద్ధం అయ్యాడు.

మహబూబ్ రెడ్డి పాఖాల్ తాలూకాలో పెద్ద జమీందారు. తాను రైతుల పేర అయేటట్టు చేయిస్తానని చెప్పి పాపాయిపేట రైతుల నుండి వేలకొద్దీ డబ్బు ఖర్చులక్రింద తీసుకొని అవారసీ అంతా ఆ భూమి తనకు చెందేలాగ, ఆ భూమి తనకే చెందాలని, తనకబ్జాలోనే వున్నదని తనపేర వడిపోయారు. (ఈ భూస్వామికి ఈ సందర్భంలోనే చేతిచోటు ఇలాంటిదేమిటా (బకరా) క్రింద 400 ఎకరాలు యిచ్చింది.) ఈ కేసుపై విచారణ జరిపి అధికారులు తీర్పు పెద్ద జమీందారుదే. అదీగాక నీకు చేతిచోటు యిచ్చాము కదా. ఇక యిక్కడానికి ఇతరులేరు, అని తీర్పు యిచ్చారు.

ఈ తీర్పు బయటపడ్డ వెంటనే పాపాయిపేట గ్రామ రైతులు ఈ కుట్ర తెలియజేశారు. ఇది తెలుసుకున్న రైతులు మళ్ళీ అధికారులు అవసరం పెట్టిన వెయ్యి రూపాయలు, టిక్కెట్లు అధికారులు ప్రభుత్వానికి ప్రజల పొట్టకొట్టి సంగతి తటస్థపరచి ప్రజల ప్రాణాలకట్ల అధికారులు ఎట్టి విచారణ చూడటలేదని ఇంత కంటె దారుణమైన సంగతి వేరే ఉండబోదని వారు వాపోయారు.

ఈ సందర్భంలో ప్రభుత్వం 2 నెలల క్రింద ఒక తీర్పు యిచ్చింది. ఈ తీర్పు ప్రకారం ఇంతకాలంగా కబ్జాలున్న రైతులు చేసేదేమంటగా, వెంటనే ఆ భూములను వాటిపైగల తమ పెట్టుబడితో భూమి (బావులు, కొట్టాలు వగైరా) దమనలో వాటి. తమ్మగాయలనుండి రైతులకే చెందాలి.

శాసన సభ్యుని పర్యటన

పొన్నూరు నియోజకవర్గం గ్రామాలలో

బాపట్ల, ఫిబ్రవరి 6

శాసనసభ్యులు శ్రీ కొల్లా వెంకయ్యగారు తమ నియోజకవర్గం గ్రామాలలో 5 రోజులు పర్యటించి గత రెండేండ్ల సంవత్సరాలలో కమ్యూనిస్టు శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ఆచెప్పిన మాటలూ, పార్లమెంటులోనూ ప్రజా సమస్యలపై సాగించిన ఆందోళనను గురించి వివరిస్తూ బహిరంగసభలలో ఉపన్యసించారు.

ఈ సందర్భంలో కల్లూపాలెము పొలెం, గరికపాడు, కల్లూరు, లింగంగుంటు, పమిడివాకపాలెం, పురులూరు మొదలగు గ్రామాలలో బహిరంగసభలు యేర్పాటు చేయబడ్డాయి.

పాలమూరులో ఘోరమైన అగ్నిప్రమాదం

పాలమూరు, ఫిబ్రవరి 10

తలుకు తాలూకా పాలమూరులో గతవారంలో ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి పాలమూరు పేటలోని యిండ్లు మెత్తం 200 కాలిపోయాయి ఈసుమారు లక్ష రూపాయలు ఆస్తి నష్టపడింది. రెండు గేదెలు ఈ ప్రమాదంలో చనిపోయాయి. నిస్సహాయ స్థితిలో నున్న మీకి గ్రామస్థులందరు 8 రూపాయల భోజన సౌకర్యం కలుగజేశారు.

ప్రభుత్వం తగు సహాయం వెంటనే యివ్వాలని అగ్నిబాధితులు అర్థించుచున్నారు. (వి. వి.)

తుని

తుని పంచాయితీబోర్డు వర్కర్ల జనరల్ బాడీ సమావేశం ఇటీవల జరిగిన సందర్భంలో పంచాయితీబోర్డులకూడ పనివారికి ఇండ్ల అద్దెరియాలు కోరుతూ తీర్మానించారు.

వ్యవసాయ కూలీలకు బంజరు భూములు

పంచాలని పిఠాపురంసభలో డిమాండు

పిఠాపురం, ఫిబ్రవరి 8

ప్రభుత్వం నిరుపయోగంగా నున్న బంజర్లు, చెరువు లోతట్టు భూములు వ్యవసాయకూలీలకిచ్చి అధికోత్పత్తికి కోడ్పడాలని కోరుతూ పిఠాపురంతాలూకా వ్యవసాయకూలీ సంఘ కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

తూర్పుగోదావరిజిల్లా పిఠాపురం తాలూకా వ్యవసాయ కూలీసంఘం కార్యకర్తల సమావేశం ఇటీవల పిఠాపురంలో జరిగింది. శ్రీ మండ రామారావుగారు అధ్యక్షత వహించారు.

శాసన సభ్యులు శ్రీ గంజి నాగేశ్వరరావుగారు సభలో ఉపన్యసిస్తూ వ్యవసాయ కూలీల దుర్భర జీవిత పరిస్థితులను గురించి వివరించారు. పారిజనోద్ధరణ పేరుతో వ్యవసాయ కూలీలను ఉద్ధరిస్తామని బాకాలూదుతున్న కాంగ్రెసు ప్రభుత్వం ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయ కూలీలు సాగు చేసుకొంటున్న బంజరు భూములపై పెత్తనాలు విధించడం, భూములను నుండి తొలగించడం జరుగుతుందని అన్నారు. ఈసారు బంజరుభూములను మార్కెటు విలువకు అమ్మాలనే ప్రభుత్వ నిర్ణయంవల్ల పేదలను ఉద్ధరించడానికో, లేక భూస్వాములను, ధనికులను ఉద్ధరించడానికో ప్రతి వారికి అర్థమవుతుందని అన్నారు శ్రీ నాగేశ్వరరావుగారు.

అనంతరం పిఠాపురం తాలూకాలో అధికంగానున్న బంజరు భూములను వ్యవసాయకూలీలకు పంచాలనీ, వేసవిలో ఖాళీగా వుండే చెరువు లోతట్టులలో ఊరగాయలు పండించుకునేందుకు అవకాశమివ్వాలనీ, నవభారత్ వాడ మొదలగు గ్రామాలలో డబ్బు చెల్లించిన వ్యవసాయకూలీలకు స్థలాలు చూపి గృహనిర్మాణానికివ్వాలనికోరుతూ తీర్మానాలు ఆమోదించారు.

మల్లాం

పిఠాపురం తాలూకా మల్లాం గ్రామంలో ఇటీవల జరిగిన వ్యవసాయ కూలీ కార్యకర్తల సమావేశానికి శ్రీ మేడపాటి హనుమన్మోహనరావు అధ్యక్షత వహించారు. వ్యవసాయ కూలీ సమస్యలపై శాసన సభ్యులు శ్రీ గంజి నాగేశ్వరరావుగారు ఉపన్యసించారు. అనంతరం గోస్సు గ్రామంలో నున్న 70 ఎకరాల బంజరు భూమిని వ్యవసాయ కూలీలకు యివ్వాలని తీర్మానించారు.

ఇండ్లులేని వ్యవసాయ కూలీలకు గృహవసతి

కల్పించాలని పిఠాపురం కార్యకర్తలసభ డిమాండు

తుని, ఫిబ్రవరి 8

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం పట్టణ వ్యవసాయ కూలీ కార్యకర్తల సమావేశం యిటీవల జరిగింది. శ్రీ తాత పూడి వెంకట్రావుగారు అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు శ్రీ గంజి నాగేశ్వరరావుగారు వ్యవసాయ కూలీలసంఘ నిర్మాణం, బంజర్లు, కూలీరేట్లు మొదలగు సమస్యలను వివరిస్తూ ఉపన్యసించారు.

చర్చల అనంతరం దిగువ తీర్మానాలు ఆమోదించబడినాయి.

ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వ్యవసాయకూలీలు సాగుకు తెచ్చిన బంజరు భూములను వారికే యివ్వాలనీ, బంజర్లు మార్కెట్ విలువకు అమ్మాలనే ప్రభుత్వ విధానం మార్చుకోవాలనీ, సాగుకు లాయకైన బంజరుభూములన్నీ వ్యవసాయ కూలీలకు పంచాలనీ, ఇండ్లులేని వ్యవసాయకూలీలకు గృహవసతికి స్థలాలు చూపాలనీ కోరారు.

అయితేపల్లి గ్రామ బంజరు భూములు

పట్టాలిప్పించాలని అభ్యర్థన

అయితేపల్లి, ఫిబ్రవరి 8

చిత్తూరుజిల్లా చంద్రగిరి తాలూకా అయితేపల్లి గ్రామానికి ఇటీవల తాలూకా అభివృద్ధి కలెక్టరు, తహసీల్దార మొదలువారు వచ్చిన సందర్భంలో గ్రామ హరిజనులు 20 మంది అధికారులకు కలుసుకొని ఈ మేమంతా [illegible] కోరుకున్నారు.

[illegible] 13 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నారు. [illegible] భూమిని [illegible] తమకు [illegible] ఇవ్వాలని [illegible] తెలియజేశారు.

తిరువాన్కూర్ కొచ్చిన్ ఎన్నికలు

కాంగ్రెసు వాదుల దుశ్చర్యలు

(2వ పేజీ తరువాయి)

పెద్దలూ, పెట్టుబడి దారులూ కాంగ్రెసును ఆక్రమించుకున్నారు. ప్రజా శత్రువుల హస్తగతమైన కాంగ్రెసు కమ్యూనిస్టులకి కాగ నియంత్రిత్వానికే జాతిపిత్రందం" అయిన తన జాతీ నామ శేషంలో ప్రకటించారు.

కాంగ్రెసు గూండాల దౌర్జన్యం

ఇక జెయింపులతో లాభంలేదని, కాంగ్రెసువాదులు దౌర్జన్య చర్యలకు పూనుకొంటున్నారు. మూవత్తుపుజా నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్న జానకమ్మ అభ్యర్థి జార్జపను కాంగ్రెసు గూండాలు పిలిరితంగా కొట్టారు. మలబార్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ కె. జాకబ్ వెళ్ళారు. అప్పటికి సభ జరుగుతూంది. దాదాపు వరకు, జాకబ్ ఉపన్యాసం మొదలైన తర్వాత, స్థానిక నాయకులు ప్రసంగిస్తున్నారు. సభలో హఠాత్తుగా కాంగ్రెసు గూండాలు, కమ్యూనిస్టు వ్యతిరేక ఫ్రంటు రౌడీలు కార్యకర్తలు మూకుమ్మడిగా వచ్చి సభను ఆక్రమించారు. మైకులను తమ స్వాధీనం చేసుకొని జాకబ్ అధ్యక్షస్థానంలో కూర్చుని గాయాలు తగిలాయి. యిప్పు జాకబ్ కొత్తగూడెం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు పట్టణాన పిళ్ళేను రాడీలు రెండు సార్లు గాయపరిచారు. ఫిబ్రవరి 6 వ తేదీ రాత్రిలో అనంతరం రౌడీలు పట్టుబడ్డారు. పలువురిలో రాళ్ళతో కొట్టారు. ప్రజాసంఘాలు కాంగ్రెసు గూండాలపర్యవసానాలు మరియు ప్రజలు కాంగ్రెసు లక్ష్యం రోజుల్లో పంపుతామని తీర్మానించారు.

ఇలాగ తన ప్రసంగం ముగించాడు. "ఇటువంటి రౌడీ చర్యలకు ప్రోత్సహించి, కాంగ్రెసు పేటితో తనకేమీ సంబంధం లేదని ప్రకటించ కూడదు.

ప్రస్తుత ఎన్నికలలో ఎలాగైనా సరే, ఏరౌడీ శక్తులకు సహకరించినా సరే, తాను విజయం పొందాలని కాంగ్రెసు భావిస్తున్నట్టుంది. కానిఇకిఅడియాశ."

ఫిబ్రవరి 6 వ తేదీన పలువు నియోజకవర్గంనుండి కాంగ్రెసు కార్యకర్త పి. పి. పిళ్లే పోటీ చేస్తున్న వారు పక్షపాతమైన అభ్యర్థి ప్రజా - సోషలిస్టు కాయపడు శ్రీ పి. పి. పి. నంబూదిరి కాంగ్రెసు గూండాలు తీవ్రంగా గాయపరిచారు. ఇదే ప్రదేశంలోనే ఆచార్య కృపలానిని తోడ రౌడీలు కొందరు గాయపరిచిన సంగతి పాఠకులకు విదితమే.

8 రోజుల క్రితం ప్రజా సోషలిస్టు ప్రజా సమావేశం కార్యకర్తలను కాంగ్రెసు గూండాలు కర్రలతో కొట్టారు. దీనిని ఖండిస్తూ గ్రామంలో ప్రజలు పెద్ద ఊరేగింపును జరిపారు ఊరేగింపు వెళుతుండగా దారిలో వున్న కాంగ్రెసు వాదులు, [illegible] గూండాలు ఊరేగింపుపై దాడి చేశారు. నంబూదిరి తీవ్రమైన గాయాలు తగిలాయి. ఊరేగింపులో అనేకమంది గాయపడ్డారు.

రౌడీసర్కారు ఎన్ని ఆటలు ఆడినా సరే, ప్రజలు పోరుగా [illegible] పనిచేస్తున్నారు. మొన్న నియోజకవర్గాలలో కాంగ్రెసు గూండాలపర్యవసానాలు ప్రజలు కాంగ్రెసు [illegible] ఓటు లేకుండా [illegible] ప్రజలు కాంగ్రెసు [illegible] తీర్మానించారు.

ప్రఖ్యాత బ్రిటిష్ న్యాయవాది డి. యన్. ప్రిట్

త్వరలో బ్రిటిష్ గయానాకు ఆగమనం

జార్జిటౌన్, ఫిబ్రవరి 9

ప్రఖ్యాత బ్రిటిష్ న్యాయవాది డి. యన్. ప్రిట్ బ్రిటిష్ గయానాకు రాకున్నారు. ఆ సందర్భంలో స్వాగత సభలు ఏర్పాటు చేసేందుకు అనుమతులనివ్వడానికి పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ జాతీయకార్యదర్శి లక్ష్మణసింగ్ శేడు పోలీసుఅధికారులను కలుసుకున్నారు.

జైలులోవున్న ఫ్రెడ్‌కౌలాన్, నజ్రుద్దీన్‌గారల తరపున వాదించడానికి, బ్రిటిష్ గయానాకు ప్రిట్ వస్తున్నాడు.

భారతదేశ సదాచారం మరిచుకొని డాక్టర్ చేడీజగన్, బర్నాంగారలు శుక్రవారంనాడు జార్జిటౌన్ చేరుకొంటారు. ఆ సందర్భంలో ఎట్టిసభలు లేకుండా వారికి ప్రశాంతంగా స్వాగత మివ్వవలెనని పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ యత్నిస్తున్నది.

మలయాలో బ్రిటిష్ నిర్బంధ విధానం

ఇపో (మలయా) ఫిబ్రవరి 9

ఈ పరిసరాలలో ఉన్న 15 వేలమంది పల్లెటూరి ప్రజలపై బ్రిటిష్ సైనికాధికారులు అకస్మాత్తుగా కఠిన కర్కశత్వం ఉత్తరపులు ఆ మధ్య జరిపారు. ఆ గ్రామాలవారు కమ్యూనిస్టు గెరిల్లాలకు సహాయం చేస్తున్నట్టు తమకు అనుమానంగా ఉన్నదని "అగ్రామాలనుకుద్ధి చేయాలనిన అవసరాన్నిగుర్తించాము"ని బ్రిటిష్ అధికారులు ఇందుకు కారణం చెప్పారు.

ఈ సైనికులు 12 మందిని అరెస్టు చేశారు వారు కమ్యూనిస్టులో, లేక కమ్యూనిస్టు సానుభూతిపరులో అని తమకు అనుమానంగా ఉన్నదట.

చెన్నా నుండి సుహృద్భావసంఘం

రానవసరం లేదటం

సింహళ ప్రధాని మొండితనం

కొలంబో, ఫిబ్రవరి 9

వైలా సుహృద్భావ రాయబార సంఘం సింహళంలో అడుగు పెట్టడానికి వీలులేదని సింహళ ప్రధానిసర్ జాన్ కోటెలావాలా పురుగుట్టాడించాడు.

ఒక స్థానిక పత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ తనదైన ఇలా అన్నాడు.

"ఈ విషయంలో నా అభిప్రాయాలేమీ మారలేదు. కమ్యూనిస్టుల కాకపల్ల సుహృద్భావకంగన్న హానియే ఎక్కువ జరగుతుంది."

జాఫ్నాలోని సింహళ రాయబారి సర్ సుజాత ఈ విషయమై పుకారాలో చింత వలసిందని సింహళ ప్రధానికోరాడు సుహృద్భావ రాయబారాల పల్ల వైలాలో వర్తకాభివృద్ధికి ఎక్కువ అవకాశం వుందని ఆయన అన్నాడు.

సింహళ ప్రధాని దీనికి జవాబుగా ఒకటి రెండు రోజుల్లో పంపుతాడని తెలియస్తూంది.

సింహళ ప్రధాని స్థానిక పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇంకా ఇలా అన్నాడు.

"ఒక వర్తకానికి సంబంధించినంత వరకే వైలా - సింహళ సంబంధాలుంటాయి. ఎట్టి వర్తకం జరగాలో ఇవిరకే నిర్ణయించబడింది. అందుచే సుహృద్భావ సంఘాల రాక ఇపుడు అవసరంలేదు."

కొచ్చిన్ రేవు కార్మికుల సంఘం

సభ్యులకు ఎన్నికలలో ఓటింగుకు స్వేచ్ఛనిస్తూ తీర్మానం

ఎర్నాకులం, ఫిబ్రవరి 9

కొచ్చిన్ రేవు కార్మికుల సంఘం తన సభ్యులంతా రాబోవు ఎన్నికలలో స్వేచ్ఛగా వోటు చేయవచ్చునని తీర్మానించింది.

ఈ సంఘంలో 12 వేల మంది రేవు కార్మికులు సభ్యులుగా ఉన్నారు. వివిధ రాజకీయపార్టీలకు చెందిన కార్మికులు ఇందులో ఉన్నారు. ఏ పార్టీ... రాజకీయపార్టీలు ఎన్నికలలో సంఘం [illegible] సభ్యులకు ఓటు [illegible] ఇచ్చుకోవలసిన తీర్మానం చేయడమైనది. ఈ సంఘంలో స్టీవ్‌డోరు కార్మికులు [illegible] కలసీలు, బజుపులు మొదలైన కూలీలు సభ్యులు.

వేదిమీదా

ఫిబ్రవరి 13 శనివారం

విజయవాడ (357.1 మీటర్లలో) ఉదయము: 6.55 సుప్రభాతం; 7.0 (తె. వా); 7.15 భక్తిరాగ మాల; 8.0 (ఆం. వా); [illegible]: 1.0 భక్తిరాగ మాల; 1.30 గీతము జరి; 1.40 (తెలుగు వా); 1.50 (తె. వా); 4.0 పనిలేదాటి; సాయంత్రము: 5.30 టి. జి. ఎస్ వీరరాఘవాచారి; 6.0 ఉత్తరాంధ్ర కథలు; 6.15 స్థానిక ప్రముఖులు, వారి వరములు; 6.20 మెహదీ, తుమ్రీ, ఖయాల్; 6.30 గ్రామస్థుల కార్యక్రమము; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమము; 7.30 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు; 8.0 టి. జి. ఎస్. వీరరాఘవాచారి; 8.30 యూత్ రిపోర్టు; 9.0 (ఆం. వా); 9.30 నేషనల్ ప్రోగ్రామ్; 11.0 సమాప్తి.

మద్రాసు (వి) (270.8 మీటర్లలో) ఉదయము: 5.55 స్వాగతము; 7.0 (తె. వా); 7.15 వారాలవరణ సూచన, ఉదయరాగము; 7.30 బాలానందం; 8.0 (ఆం. వా); సుధ్యాహ్నము: 1.0 గీతమాలిక; 1.30 (ఆం. వా); 1.40 గీతమాలిక; 1.50 (తె. వా); 2.0 వీణ; 4.0 పిల్లలకు; 4.30 పాశ్చాత్యసంగీత; సాయంత్రం: 5.30 వీణ; 6.15 జాతస్వరం; 6.30 గ్రామస్థుల కార్యక్రమము; 7.0 (తె. వా); 7.15 గ్రామస్థుల కార్యక్రమం; 7.30 అపూర్వరాగములు ప్రసంగము; 7.45 జంత్రసమ్మేళనం; 9.30 నేషనల్ ప్రోగ్రామ్; 11.0 సమాప్తి.

హైద్రాబాద్ (411.8 మీటర్లలో) ఉదయము: 6.55 సుప్రభాత్; 7.0 (తె.వా); 7.15 ఎ. ఆర్. వెంకటరామన్; 7.45 గీత్; 8.0 (ఆం. వా); 8.15 (హిం. వా); 8.30 భక్తిలేఖ; 8.45 గీత్; సుధ్యాహ్నము: 12.30 సబ్‌రంగ్; 12.50 (మ. వా); 1.0 కమెడియన్; 1.30 సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్; 1.45 వీణ; 1.50 (తె. వా); సాయంత్రం: 5.30 ఎ. ఆర్. వెంకటరామన్; 6.0 కన్నడమనకార్యక్రమము; 6.30 టి. సూర్యకుమారి, 6.35 పి. లీల; 6.40 స్థానిక ప్రముఖులు; 6.45 గ్రామసీమ; 7.0 (తె. వా); 7.15 గ్రామసీమ; 7.45 (ఉ. వా); 8.15 భక్తిలేఖ; 8.30 సారంగి; 8.45 గీత్; 9.0 (ఆం. వా); 9.15 (ఉ. వా); 9.30 నేషనల్ ప్రోగ్రామ్; 11.0 సమాప్తి.

సవరణ

6-2-54 వ తేదీ విశాలాంధ్రలో "మత్స్య పారిశ్రామికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి." అనే శీర్షికతో ఒక వార్త పొరపాటున ప్రచురించబడింది. విశాఖపట్నంలోని గాంధీగ్రామంలోని అగ్నికుల క్షత్రియులు మత్స్య పారిశ్రామిక వృత్తి దారులుకారు. వారు కానిచో నిర్మాణ రంగంలో పని చేస్తున్నారు. ఇటీవల జరిగిన గాంధీగ్రామం అగ్నికుల క్షత్రియుల సంఘం వార్షిక సభలో అధ్యక్షులు ప్రసంగించుతూ "అగ్నికుల క్షత్రియులకు కాపు కులంలో కొన్ని స్థానాలు ప్రత్యేకించేటట్లు ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపవలసిందిగా కలవారు యిచ్చారు. ఈ వార్తను పొరపాటుగా ప్రకటించినందుకు మనిచారం తెలుపుకున్నాము.

— (సంగి)

సంక్షిప్త సమాచారాలు

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా కమ్యూనిస్టు సెల్లు కార్యదర్శుల, గ్రామ కమిటీ సభ్యుల ప్రత్యేక అభ్యర్థుల సమావేశం రామచంద్రపురంలో యీనెల 20, 21 తేదీలలో జరగుతుంది.

♦ ♦ ♦

నూజివీడు తాలూకా ప్రాథమికోపాధ్యాయుల సంఘ విస్తృత సమావేశం ఈ నెల 14 వ తేదీ ఉదయం 8 గంటలకు నూజివీడు శ్రీ రామా హిందూ ఎలిమెంటరీ స్కూలులో జరుగుతుంది.

♦ ♦ ♦

బాపట్ల తాలూకా కమ్యూనిస్టు సెల్లు కార్యదర్శుల, గ్రామ కమిటీ సభ్యుల సమావేశం ఈ నెల 13 వ తేదీ ఉదయం 8 గంటలకు తాలూకా కమిటీ కార్యాలయం, బాపట్లలో జరగుతుంది.

పెద్దనదులపై ప్రాజెక్టులకు దీర్ఘకాలంపట్టవచ్చునట!

ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి రేడియో ప్రసంగం

విజయవాడ, ఫిబ్రవరి 11

కృష్ణాగోదావరి పెన్నానదుల నీటిపారుదల ప్రాజెక్టులు అమలు జరగడానికి చాలా సంవత్సరాలు పడుతుందని, ఇల్లాంటి పెద్దపెద్ద నదులకు సంబంధించిన స్కీములవలన స్థిరమైన ప్రయోజనాలు సిద్ధిస్తవనేమాట నిజమే కాని అవి ఆ నదులకు దూర ప్రాంతాల్లోవున్న ప్రజానీకానికి అంత తృప్తినీ ఉత్సాహాన్ని కలిగించవని ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న రాత్రి విజయవాడ రేడియోలో ఆంధ్రలో నీటిపారుదల స్కీములు అనే విషయంపై ప్రసంగిస్తూ అన్నారు.

అయితే ఈ అసంతృప్తిని తొలగించడానికి అయా ప్రాంతాల్లో నీటి పారుదలకు చిన్నచిన్న స్కీములను అమలు జరపడం అత్యవసరం అన్నారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి మొదటి పంచవర్ష ప్రణాళికలో చేర్చిన స్కీములను క్రమపద్ధతిలో పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందిగా ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌ను కోరింది. గోదావరిపైన నిర్మించే ప్రాజెక్టులు కూడా వీటితో పాటు నిధాలు చేయబడుతున్నారు. ఆ స్కీము పేరు యేదో ఇంకా నిర్ధారణ కాలేదు.

కృష్ణాది ప్రాజెక్టులకూ యితర ప్రాజెక్టులకూ భేదమున్నది. సిద్ధేశ్వరం, నందికొండ, పులిచింతల ప్రాజెక్టులు నవలార్థక ప్రాజెక్టులు. ఈ భారీ పెట్టుబడికి కేంద్ర సహాయం అవసరం. కృష్ణా, గోదావరుల జలాలను ఉత్తమంగా వినియోగించే విషయమై పరిశీలన జరుపవలసినదని ప్లానింగ్ కమిషన్ ఆడేశించిన ఖోస్లా కమిటీకి కృష్ణా గోదావరి, పెన్నానదుల అభివృద్ధి మూడు ఘట్టాలుగా యోచించి, సిఫార్సుచేశారు. కృష్ణానది విషయంలో సిద్ధేశ్వరంవద్ద ఒకటి, నందికొండవద్ద ఒకటి, పులిచింతలవద్ద ఒకటి, ఆనకట్టల నిర్మించాలనీ, ఈ మూడినీ మూడు ఘట్టాలుగా పూనుకోవాలనీ సూచించారు. మొదటి ఘట్టమైన నందికొండ ప్రాజెక్టుతోపాటు, పెన్నారు ఆనకట్ట, కావలి, కనుపూరు కాల్వలు మద్రాసుకాల్వ నీటివనరూ ఆరంభించాలి. నందికొండ ప్రాజెక్టు హైదరాబాదుతో కలిసి నిర్మించాలి. ఈ సిఫార్సులను ప్లానింగు కమిషన్ పరిశీలించి, యింకా తరితీవ జరగాలని నిర్ణయించింది. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు కె. సి. కెనాల్ అభివృద్ధి, నందికొండ పడికట్టు కాల్వకి, పులిచింతల స్కీముల విషయమై తరి, లవణ జనపబడి ఫలితాలు ప్లానింగ్ కమిషన్‌కు తెలియజేయబడినవి. ప్రాజెక్టు మీద పని ఆరంభమయ్యే నాటికి, ఆరిక, సాంకేతిక బాధ్యతలు, నిర్మాణ కార్యక్రమాలు, వీటి విషయంలో రాష్ట్రానికి, కేంద్రానికి యెంత కాలం నిర్వహించవలసి దీర్ఘనిర్ణయించబడుతుంది. ప్లానింగ్ కమిషన్, కేంద్ర ప్రభుత్వాల సహాయంతో త్వరలో కృష్ణా ప్రాజెక్టు ఒకటిగాని, యింకొకటిగాని ఆరంభం కావచ్చు.

రోడ్డు బిడ్జి రెగ్యులేటరు

కృష్ణా రెగ్యులేటర్, రోడ్డు బ్రిడ్జి గూర్చి రెండు మాటలు చెప్తాను. కృష్ణ ఆనకట్ట భద్రతకు, దాని క్రింద నున్న పదకొండు లక్షల ఎకరాల సారవంతమైన భూమి రక్షణకు మన ప్రభుత్వం యిప్పటి ఆనకట్టపై ఒక రెగ్యులేటర్‌తో కూడిన వంతెన నిర్మాణాన్ని 1958 డిసెంబరులో కేంద్ర ప్రభుత్వ ఆమోదాన్ని ఆశిస్తూ మంజూరుచేసి పని సాగించడానికి ఫీస్ ఇంజనీరుకు అనుమతి నిచ్చింది. ఈ 18 వ తేదీన మన ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు గారు, యీ రెగ్యులేటరు రోడ్డు బ్రిడ్జికి శంకుస్థాపన జరుపబోతున్నారు. ఈ స్కీము ఖర్చు అంచనా రూ. రెండు కుందల డెబ్బైఒక్కలక్షలు. ఇందులో వంతెన ఖర్చు రూ 61.17 లక్షలు. ఇది కేవల మార్గానికు సంబంధించినది. కాబట్టి యీ ఖర్చును కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. ఇందులోలాగా అదనంగా లక్ష ఎకరాలభూమి సాగులోకివస్తుంది. ఆంధ్ర దేశానికి అక్షయపాత్ర అయిన కృష్ణా డెల్టాలోని లక్షల ఎకరాలకు అదనంగా ఇరవై అయిదువేల టన్నుల ఆహార ధాన్యాలు పండగలవు. ఈ స్కీము పంచవర్ష ప్రణాళికలలో భాగంకాదు. కాని, అభివృద్ధి దృష్ట్యా యిది చాలా ముఖ్యమైన కార్యక్రమం. వచ్చే రెండేండ్లకు ప్రణాళికలో యిది చేర్చబడింది.

చిన్న స్కీములు

అకాలవృష్టికిగాని లేక్షామానికిగాని లోనగు ప్రాంతాలకు శాశ్వతంగా రక్షణ కల్గించడానికిగాను తగిన కార్యక్రమానికి జాతీయ పంచవర్ష ప్రణాళిక 40 కోట్ల రూపాయలను కేటాయించింది. మన రాష్ట్రానికు కేటాయించబడిన మొత్తం కోట్ల రూపాయలు. ఈ కార్యక్రమంలో కె. సి. కెనాల్ అభివృద్ధిస్కీమును, 27 చిన్న, మధ్యరకం నీటిపారుదల స్కీములను చేర్చవలసిందిగా ప్రభుత్వం సిఫారసుచేసింది.

ఇక మైనర్ ఇరిగేషన్ కార్యక్రమం సంగతి. జాతీయ ప్రణాళికలో ఇందుకుగాను 1953-56 సంవత్సరాలకు 30 కోట్ల రూపాయలు కేటాయించబడింది. ఈ కార్యక్రమంక్రింద రాష్ట్రాలకు కేంద్రం రుణాలద్వారా తోడ్పడుతుంది. ఈ ప్రణాళిక గడువులోలోపల నూట ఎనభై రెండు చిన్నస్కీములు పూర్తిగా అమలు జరుపబడ్డవని నిర్ణయించబడింది. ఈ స్కీములు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ అమలుజరుపబడుతవి. రాబోయే రెండేండ్లలో యీ కార్యక్రమాల కన్నిటికీ ఇరవైకోట్ల రూపాయలకుపైగా ఖర్చు పెట్టాలని సంకల్పం. గత శతాబ్దాల్లో నిర్మించినదానికన్న, రెండురెట్లు మూడు రెట్లు వచ్చే కొలది సంవత్సరాలలో సాధించాలని మన సంకల్పం, అని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

బామహా నదీలోయ యావత్తూ విముక్తి

వియత్‌మిన్ రేడియో ప్రకటన

హాంకాంగ్, ఫిబ్రవరి 10

జామహా నదీలోయ యావత్తూ విముక్తి చేయబడిందని వియత్‌మిన్ రేడియో ప్రకటించింది. ఊవాంగ్ ప్రభాంగ్‌కు తూర్పున్నంగా నలభై మైళ్ళలోవున్న పొక్సాంగ్‌ను ప్రజాసేనలు ఫిబ్రవరి 5 న వశపరచుకున్నాయి.

ఈ పట్టణాన్ని తాము ఖాళీచేశామని ఫ్రెంచి సేనలు నిన్న చెప్తున్నాయి.

ఊవాంగ్ ప్రభాంగ్‌కు ఉత్తరంగా 12 మైళ్ళలో జామహా, మెకాంగ్ నదులు కలిసేచోట పాకూ పాక్సాంగ్ అనే పట్టణం వరకూ విముక్త ప్రాంతం వుందని వియత్‌మిన్ రేడియో ప్రకటించింది.

ఉత్తర లావోస్‌లో జరిగిన యుద్ధంలో ఈనెలలో 17 ఫ్రెంచి యూనియన్ కంపెనీలను తుడిచిపెట్టామని కూడా వియత్‌మిన్ రేడియో ప్రకటించింది.

నిన్న పాక్సేను తూర్పుగా 40 మైళ్ళలోవున్న హైకాంగ్‌ను ఖాళీ చేశామని ఫ్రెంచి సేనలు ప్రకటించాయి.

మిల్లుబట్టల సెస్సువిధి

మద్రాసు వాటాకు 90 లక్షలు రాగలవట

మద్రాసు, ఫిబ్రవరి 10

కేంద్ర ప్రభుత్వం మిల్లుబట్టలపై వసూలుచేసే సెస్సు నిధి నుండి మద్రాసు వాటాకు 90 లక్షలు రాగలవని ప్రభుత్వం అంచనా కడుతోంది. రాష్ట్రంలో జేనేతరవ్యాపార సంఘాలు అడ్డుబట్ట 5 రూపాయిలకన్నా ఎక్కువ కొనేవారికి రూపాయికి అణన్నర డిస్కౌంటు ఇచ్చే నిమిత్తం ఈ నిధినుంచి ప్రభుత్వం రిబేటు ఇస్తుంటే. అయితే ఈ నిధిని సమగ్రంగా వినియోగించడాని కింకా వథకం తయారుకాలేదు.

'మరో ప్రపంచ యుద్ధాన్ని తల యెత్తనీయం'

ఎన్నికల ప్రణాళికలో సోవియటు కమ్యూనిస్టుపార్టీ హామీ

లండన్, ఫిబ్రవరి 10

మరో ప్రపంచయుద్ధం తిరిగి సంభవించకుండా చూస్తామని సోవియటు కమ్యూనిస్టుపార్టీ నేడు ఎన్నికల ప్రణాళికలో తెలియజేసింది. అన్నిదేశాల ప్రజలతో శాంతి, స్నేహాలను పెంపొందించుకోడమే సోవియటు విదేశనీతి అని కూడా 9 వేల మాటలతో కూడిన ఆ ప్రణాళిక వివరించింది.

ఆ ప్రణాళిక ఇంకా ఇలా వివరించింది.

"అయితే మనదేశ రక్షణకు సోవియటు సైనిక శక్తిని పెంపొందించుకుంటూ పోవాలి".

సోవియటు వార్తా సంస్థ "టాస్" ఈ ప్రణాళికను ప్రచురించింది.

ఈ ప్రణాళిక తమ అంతరంగిక, విదేశాంగ విభాగాలను సమీక్షించింది. మార్చి 14 న సుప్రీమ్ సోవియటుకు జరగనున్న ఎన్నికల సందర్భంలో ఈ ప్రణాళిక ప్రకటించబడింది.

ప్రణాళిక ఇంకా ఇలా వివరించింది.

"మరో ప్రపంచయుద్ధం రాకుండా సోవియటు ప్రభుత్వమూ, కమ్యూనిస్టు పార్టీ తమ యావచ్ఛక్తినీ ఉపయోగించుతుంది.

"మేము దురాక్రమణ దారుల బెదరింపులకు జేరకి భయపడడం లేదు. మా ప్రజలు, ప్రపంచ ప్రజల క్షేమం దృష్ట్యా శాంతి కోసం అచంచలంగా, సుస్థిరంగా నిలబడతాం.

"శాంతి యుతంగా పరిష్కరించలేని అంతర్జాతీయ సమస్యలంటూ ఏవీ ఈనాడు లేవు."

పక్షాలలో అమెరికన్ రాయబారి లాయ్ హెండర్సన్ బొంబాయి మీదుగా, కొలంబో వెళ్ళుతున్నాడు.

ఢిల్లీలోని క్రికెట్ కంట్రోలుబోర్డు వారి రజతోత్సవానికి యూనియన్ ఉపాధ్యక్షుడు రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేశారు.

తూర్పు బెంగాల్‌లో గవర్నర్ పరిపాలన

నిజంకాదట

ఢాకా, ఫిబ్రవరి 10

మార్చి 15నుండి తూర్పుబెంగాల్‌లో గవర్నర్ పరిపాలన ఏర్పడుతుందన్న వార్తలను పాక్ ప్రధాని ఖండించాడు.

ప్రస్తుత శాసనసభ మార్చి 14 న అంతం అవుతుంది. మార్చి 8నుండి ఎన్నికల ప్రారంభమైనా వెలాఖరుగాని నూతన మంత్రివర్గం ఏర్పడదు. అందుచే గవర్నర్ పరిపాలన ఏర్పడుతుందని వదంతి వ్యాపించింది.

ముస్లింలీగ్‌లో కలతలు పెట్టడానికే ఈ వార్త ప్రచురించబడిందని మహమ్మదాలీ అన్నాడు.

తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రితో మహమ్మదాలీకి ఒప్పందాలున్నవనీ అకారణాన ఆయనను తొలగించడానికి మహమ్మదాలీ సూచిస్తుందని వార్తలు వచ్చాయి.

ఇవాళ నూరుల్ అమీన్ పాక్ ప్రధానితో రెండుసార్లు సమావేశమయ్యాడు.

తూర్పు బెంగాల్ మంత్రులు, ఇప్పుడు ఇచట పర్యటించుతున్న కేంద్ర మంత్రులు ఫిబ్రవరి 12 న సమావేశమై ఎన్నికలు సూచించి చర్చించాలని మహమ్మదాలీ నిశ్చయించాడు. ఈ కారణంగా ఆయన ఫిబ్రవరి 12 న నౌఖాలీ ప్రయాణం మానుకున్నాడు.

ఇండో-చైనా యుద్ధంతో అమెరికా పాత్ర

ప్రత్యక్షంగా పాల్గొనదని ఐసెన్‌హోవరు ప్రకటన

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 10

ఇండో-చైనా యుద్ధంలో ఫ్రెంచివారికి అమెరికా చేస్తున్న సహాయం, ఆ భూభాగపు ప్రత్యక్ష యుద్ధంలో అమెరికా పాల్గొనకుండా వుండడానికే నని నేడు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ అన్నాడు.

వారంవారం జరిపే పత్రికా సమావేశ గోష్ఠిలో ప్రసంగించుతూ ఐసెన్‌హోవర్ ఇంకా ఇలా అన్నాడు.

"ఆ ప్రాంతంలో ముఖ్యంగా పెద్ద సేనలతో సర్వతోముఖ యుద్ధంలో అమెరికా ఇరుక్కోడం కంటే విషాదమైనదేమీ వుండబోదు."

డెమాక్రాట్ పక్ష నాయకుడు సెనేటర్ జాన్ స్టెన్నిస్ చేసిన వ్యాఖ్యానాలపై ఐసెన్‌హోవర్ వివరణగా అన్నాడు. స్టెన్నిస్ ఇలా అన్నాడు. "ఇండోచైనాకు అమెరికా నుండి 200 మంది సాంకేతిక నిపుణులను పంపడం, ఆయుద్ధంలో అమెరికా జోక్యం కలుగజేసుకోవడానికు దారితీయవచ్చు."

అమెరికా నుండి వెళ్ళే సాంకేతిక నిపుణులు అమెరికా విమానాలను తరిగేలను ఎలా ఉపయోగించాలో ఫ్రెంచివారికి తెలియజేస్తారని ఐసెన్‌హోవర్ అన్నాడు.

జూన్ నెల మధ్యలో అమెరికా నిపుణులు తిరిగి వచ్చేస్తారు. కాబట్టి వారు వాస్తవ యుద్ధంలో పాల్గొనే సమస్యలేదని ఐసెన్‌హోవర్ అన్నాడు.

ఇండోచైనా యుద్ధం తీవ్రమైనప్పటికి కూడా అమెరికా పాల్గొనవా? అని ప్రశ్నించగా, ప్రస్తుత పరిస్థితులను బట్టి దోస్యం చెప్పబోవడం లేదని అమెరికా అధ్యక్షుడన్నాడు. ఇండోచైనాలో ఫ్రెంచి, వియత్‌నామ్ సేనల విజయానికి తోడ్పడడమే అమెరికా లక్ష్యం అని ఐసెన్‌హోవర్ అన్నాడు.

ఆంధ్ర ప్రభుత్వంచే ఖైదీల విడుదల

న్యాయనిర్వహణకు భంగం కలగలేదని హైకోర్టు తీర్పు

మద్రాసు, ఫిబ్రవరి 11

జనవరి 14 న ఖైదీలనందరినీ విడుదల చేస్తూ ఆంధ్రప్రభుత్వం చేసిన ఉత్తరువు వల్ల న్యాయ నిర్వహణ కెట్టి భంగము రాలేదని నేడు హైకోర్టులో జస్టిస్ గోవిందమీనన్, జస్టిస్ చంద్రారెడ్డి గారలు తీర్పు ఇచ్చారు.

ఆంధ్ర ప్రభుత్వముచేత శిక్షించబడిన ఖైదీలుకొందరు హైకోర్టుకు చేసుకున్న అపీళ్ళు జనవరి 19న విచారణకు వచ్చినవి. సమస్త ఖైదీలందరినీ ఆంధ్ర ప్రభుత్వం విడుదల చేసేందుకుగాను ఆకేసులను విచారించ కూడదని, ఆంధ్ర ప్రభుత్వాన్తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభ్యంతరం చెప్పారు.

దానిపై, ఆంధ్ర ప్రభుత్వ చర్య న్యాయ నిర్వహణకు అత్యంతరం కలిగించిందా అన్న ప్రశ్న ఉదయించింది. అలా కలిగించ లేదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు.

అదేవిధముపై జడ్జీలు నేడు తీర్పు ఇస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభిప్రాయంతో ఏకీభవించారు. అయితే, కేసులపై తీర్పు ఇచ్చేటప్పుడు ఇప్పటికీ హైకోర్టులో ఉండనే ఉన్నదనీ, ఎవరైనా మాజీఖైదీలు తమ కేసులపైన తీర్పులో చెప్పారు.

మాలోటావ్ ప్రతిపాదన

(మొదటి పేజీ తరువాయి)

"ఇప్పుడు యూరప్‌కు మళ్ళా అట్లాంటిక్ కూటములుగా చీలికలుకాకి 'అట్లాంటిక్ కూటమి ఒడంబడిక' పూనుకుంది. అట్లాంటిక్ కూటమి నిర్మాతలు పశ్చిమయూరప్ కూటమికి ప్రతిపక్షంగా యూరప్ సైన్య నిర్మాణాన్ని పట్టుదలతో కొనసాగించబూనుకున్నారు.

"సోవియట్ భద్రతకు హామీలు అంటూ బ్రిటన్ అమెరికా ప్రభుత్వ ప్రతినిధుల వాగ్దానాలను తెగ ప్రకటిస్తున్నారు. దీని అంతరార్థ మేమిటి? ఈ వాగ్దానాల విలువ ఏమిటి?

"అమెరికా, బ్రిటన్లు ఉత్తర అట్లాంటిక్ కూటమిలో ప్రధాన భాగస్వాములు. యూరప్ రక్షణ కూటమి నిర్మాణం, ఈ అట్లాంటిక్ కూటమి శాఖలనే ఉంటుంది. అంటే, పశ్చిమ జర్మనీని తిరిగి సాయుధం చేయడంలో బ్రిటన్, అమెరికాలు చేస్తున్న ప్రధానపాత్ర కారణము. అలాగే చేతులతోనే జర్మన్ సైనిక శక్తిని పునరుద్ధరిస్తున్న బ్రిటన్, అమెరికాలు, ఆ జర్మనీ దురాక్రమణ నుండి సోవియట్ రక్షణకు ఎలా హామీ యివ్వగలరు.

"బ్రిటన్, అమెరికాల సాయుధ శక్తిని పశ్చిమ రాజ్యాలు యూరప్ సైన్య నిర్మాణానికి ప్రణాళికలోనూ, దానికి బదులుగా యూరప్ సమిష్టి రక్షణకు సోవియటు ఒక ఒడంబడికను సూచిస్తుంది.

"1947 లో రియోడిజనిరో (బ్రెజిల్ రాజధాని)లో దక్షిణ అమెరికా రాజ్యాలన్నీ కలిసి అమెరికాలో ఒకవత్సర రక్షణఒడంబడికను చేసుకున్నాయి. అది సాధ్యమైనప్పుడు, యూరప్‌లోకూడా అదేవిధమైన సమిష్టి రక్షణ వ్యవస్థను స్థాపించడం ఎందుకుసాధ్యం కాకూడదు?

"ఈ సూచనను కూలంకుషంగా అగ్రరాజ్యాలూ బలపరచినట్లయితే, యూరప్ సైన్య నిర్మాణ పథకం మొదలయిన వాటి ప్రసక్తే ఇక అక్కరలేకుండా పోతుంది.

"మనముందు ఇప్పుడీ సమస్య ఉన్నది. అది కూలంకషమైనదేమీకాదు. కాని, దాని పరిష్కారం ముమ్మాటికీ సాధ్యమే."

డల్లెస్ వాదన

"విశేషదురాక్రమణ ప్రమాదంనుండి పశ్చిమజర్మనీకి, పశ్చిమ యూరప్‌లో చాల భాగానికీ ఏల్లాంటి రక్షణ లేకుండా ఈఒడంబడిక కలిగిస్తుంది"నని డల్లెస్ ప్రకంగిస్తూ, మాలోటావ్ ప్రతిపాదనపై వ్యాఖ్యానించాడు.

పశ్చిమరాజ్య ప్రతినిధి వర్గాల కంగారు

పశ్చిమ రాజ్యాలు తలెత్తిన పథకాలకు, ఇంతవరకు తగిలిన దెబ్బలన్నిటికన్నా, నేటి ప్రతిపాదనతో మాలోటావ్ తీసినదెబ్బ చాల గట్టిదనపశ్చిమ రాజ్యాల ప్రతినిధి వర్గాలు కంగారుపడుతున్నాయి. ఈ ప్రతిపాదనలనే గాని అంగీకరిస్తే అట్లాంటిక్ కూటమికీ, యూరప్ సైన్య నిర్మాణ పథకానికీ తిలోదకాలు పడవలసివస్తుందని వారు అనుకుంటున్నారు. అంతేకాదు. అట్లాంటిక్ కూటమి ప్రణాళికకింద పశ్చిమ జర్మనీలో నిర్మించిన సైనిక స్థావరాలనన్నిటినీ కూడా నిర్మూలించ వలసివస్తుందని కూడా వారు కంగారుగా అనుకుంటున్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉక్కు కర్మాగారం

ఒరిస్సాలో స్థాపన సంభవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

డెబ్బైరెండుకోట్లు వెచ్చించి, నిర్మించబోతున్న ఉక్కు కర్మాగారాన్ని యెక్కడ నిర్మించాలనే విషయాన్ని కేంద్రప్రభుత్వం రేపటిలోగా నిశ్చయించుకొంటుందని తెలుస్తోంది.

ఈవిషయంలో ప్రభుత్వానికి సలహాదారులుగా పనిచేస్తున్న మిస్టర్ స్క్రిప్స్ అండ్ డీహాగ్ జర్మను నిపుణులు, ఒరిస్సాలోని దూరాలా అనువైన స్థలమని సలహా యిచ్చారట.

ఈ కర్మాగారాన్ని రహస్యంగా నే నిర్మించడం సిండిగా మధ్యప్రదేశ్ ప్రభుత్వం పట్టుబడుతూన్నట్లు తెలుస్తోంది.

అయితా కేంద్ర ప్రభుత్వం జర్మను నిపుణుల సలహానే స్వీకరిస్తారని భావించబడుతోంది.

రుమేనియా వ్యాపార ప్రతినిధివర్గం

చర్చలకు ఢిల్లీకి ఆగమనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

భారత ప్రభుత్వంతో వ్యాపార వాణిజ్యాలు చేసుకునేందుకని, ఐదుగురు సభ్యుల రుమేనియా ప్రభుత్వ ప్రతినిధి వర్గం నేడు న్యూఢిల్లీకి చేరుకుంది.

రుమేనియను విదేశ వ్యాపార శాఖాధ్యక్షుడైన మిహాయ్ జీయాబాను యీ ప్రతినిధివర్గానికి నాయకుడు.

1950 - 51 లో, 1,61,800 రూ. విలువచేసే ఎగుమతులను మాత్రంచేసింది భారతదేశం. 1952లో ఎగుమతులు లేనేలేవు, తుల్లీ 52 - 53లో 317,000 రూ. ఎగుమతులు మాత్రం జరిగాయి.

గడచిన మూడుసంవత్సరాలలోనూ మనం ఆకేశం నుంచి చేసుకున్న దిగుమతులు లేవు.

మన దేశంనుంచి, లక్క, తోళ్ళు, టీ మొదలైనవి దిగుమతి చేసుకుని, నూనె, యంత్రాలు మొదలైనవి మన దేశానికి యెగుమతి చేయాలని వారి వుద్దేశం.

క్రీడారంగం

వెయిట్ లిఫ్టింగ్, కుస్తీ పోటీలు

తెనాలిలో 14 వ తేదీన

తెనాలి, ఫిబ్రవరి 10

మనవ ఆంధ్ర ఎమెచ్యూర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు, ప్రథమ ఆంధ్ర ఎమెచ్యూర్ కుస్తీ పోటీలు ఈ నెల 14 వ తేదీన శ్రీ పుయ్యూరు కుమారరాజా గారి అధ్యక్షత క్రింద తెనాలిలో సత్యనారాయణ టాకీస్ ఆవరణలో జరుగుతాయి. పై పోటీలతోపాటు వడ్డీలు, బస్కీలు, సూర్యనమస్కారాలు, యోగాసనాలలోకూడా పోటీలు జరుగుతవని, ఈ పోటీలలో పాల్గొనవారు ప్రవేశ పత్రాలు పెంపొందించుకుని వలసిందని ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కొమ్మూరి విశ్వనాథంగారు ప్రకటించుతున్నారు.

భారత ప్రధాని నెహ్రూకు మహమ్మదాలీ జాబు

కాశ్మీర్ విలీనీకరణసమస్యపై

కరాచీ, ఫిబ్రవరి 10

భారత దేశంలో కాశ్మీర్ విలీనం కావాలని కాశ్మీర్ రాజ్యాంగ నిర్ణయసభ చేసిన ఇటీవలి తీర్మానాన్ని తిరస్కరించ వలసిందని భారతప్రధాని నెహ్రూను కోరుతూ పాకిస్తాన్ ప్రధాని మహమ్మదాలీ ఒక జాబు పంపినట్లు తెలుస్తోంది.

మహమ్మదాలీ ఇక్కడ ఢాకాలో నిన్న సిల్హట్‌లో బహిరంగంగా ఒకప్రకటన చేశాడు.

ఉన్నిబట్టలకు
స్వామీనీకాఫ్‌కిట్సు
బి.ఆర్.యస్.ఇండస్ట్రీస్
కాకినాడ.

దుర్గావిలాస్
మిలటరీ భోజనహోటల్
గవర్నరుపేట సెంటర్
విజయవాడ2

బజారుధరలు

విజయవాడ, ఫిబ్రవరి 11

(సాయంత్రం గ. 3-0)

బంగారం ధరలు

	రు.	అ.	పై
కేలిమి : పాట్లా	85	14	0
జహాపా	85	4	0
నవరసు	57	6	0
వెండి : 100 తులములు	160	0	0
1 తులము	1	10	0

ధాన్యం ధరలు

166 పౌ. బస్తా	పాత		కొత్త	
24 నెంబరు రు.	30	0 0	24	8 0
తంగసాలు	28	0 0	21	8 0
12 నెంబరు	25	0 0	20	8 0
అక్కుళ్ళు	24	8 0	20	0 0
తనుము	24	8 0	20	0 0
కొణామణి	24	8 0	20	0 0

బియ్యం ధరలు

246 పౌ॥ బస్తా	పాత		కొత్త	
24 నెంబరు	66	0 0	56	0 0
12 నెంబరు	64	0 0	50	0 0
అక్కుళ్ళు	54	8 0	45	0 0
తనుము	54	8 0	45	0 0
కొణామణి	54	8 0	45	0 0

అవరాలు

మినుములు 240 పౌ	44/-	45	0	0
కందులు	26/-	27	0	0
నల్లపెసలు (యాగాని)	34/-	35	0	0
పచ్చపెసలు 280 పౌ॥		32	0	0
పచ్చపెసలు (పెట్టని)		37	0	0
శెనగలు 225 పౌ॥		45	0	0
ధనియాలు 90 పౌనులు		25	0	0
తులసలు		33	0	0
ఆముదాలు	86/-	37	8	0
పంచదార (ఉయ్యూరు)		87	8	0
,, (విజేత)		85	0	0
బెల్లం మణుగు		5	4	0
మిర్చి మణుగు		22	0	0
తేనెసెనగ పప్పు 177 పౌ		59	0	0
,, నూనె మణుగు		15	4	0
,, కేక్ 160 పౌ॥		15	8	0
,, పడ్డిపిండి 16 పౌనులు		17	0	0
కొబ్బరి బాయిలు అమలాపురం		178	0	0
పొలకొల్లుని		172	0	0
కొబ్బరినూనె డబ్బా		32	4	0

12—2—54

శ్రీఈశ్వరమహల్
ప్రేమ లేఖలు (తెలుగు)
రాజకపూర్, నర్గీస్
8 వ వారం రెండు ఆటలు

శేష్ మహల్
AAS ఆస్
కామిని కౌశల్, శేఖర్, సింప్రకాశ్
మూడు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
చంద్రహారం
శ్రీరంజని, రామారావు, రంగారావు
6 వ వారం రెండు ఆటలు

శ్రీలక్ష్మీటాకీస్
అంతా మనవాళ్లే
యన్. వి. రంగారావు, సి.ఎస్. ఆర్
నరసింహారావు, కృష్ణకుమారి, జనప
5 వ వారం 3 ఆటలు

శ్రీసీతారామహాల్
H. G. Well's
THE WAR OF THE WORLDS
హెచ్. జి. వెల్స్ రచించిన
ఆకారంలేని అంగార రాక్షసులు
పంచరంగులచిత్రం. మూడు ఆటలు

శ్రీమారుతిసినిమా
మయూర్ పంఖ్
గేవాకలర్ చిత్రము
కిశోర్‌సాహు, నుమ్రాకాశ
2 వ వారం మూడు ఆటలు

2 వ వారం
మారుతీ విజయవాడ
శ్యామల రాజమండ్రి
తదుపరి చిత్రం:
లక్ష్మి గుంటూరు
సత్యనారాయణ తెనాలి
త్వరలో
మిగతా కేంద్రాలలో
మయూర్‌పంఖ్

అందరూ బ్రహ్మాండమైన విడుదల! నేడే చూడండి!
రాజశ్రీ పిక్చర్సువారు సమర్పించు గొప్ప హిందీ పౌరాణిక చిత్రం

"నాగుల చవితి"
(నాగ పంచమి)
నిరూపరాయ్, మనోహర్ దేశాయ్, దుర్గాఖోటే, బిపిన్‌గుప్తా.
న్యూ బాంబే గుంటూరు బోడ్డువారి విజయనగరం
దురా మహల్ బంగరు కృష్ణా పిక్చర్ ప్యాలెస్
ప్రభాత్ విశాఖపట్టణం రాజమండ్రి
విడుదలకు సిద్ధంగా నున్నది:
గేవాకలర్‌లో అల్లాబాద్‌లోని
'కుంభమేలా' ఉత్సవముల రీలు

సంపాదకులు, ప్రచురణకర్త:— కాళీపట్నం రామారావు:— ముద్రణ స్వతంత్ర పబ్లిషర్స్ తమ పక్షాన స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, బరంగ్ పేట నుండి విజయవాడ. సంపాదకవర్గం:— పోలూరి హనుమంతరావు, [అధ్యక్షులు] కంఠంపాటి సత్యనారాయణ, కాళీపట్నం రామారావు